తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

### గజేంద్ర మోక్ష అలంకారంలో...

# సర్వభూపాల వాహనంపై మలయప్ప



తిరుమల, సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో శుక్రవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి సర్వభూపాల వాహనంపై గజేంద్ర మోక్ష అలంకారంలో భక్తులకు అభయమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా సాగిన ఈ వాహనసేవలో వివిధ రాష్ట్రాల కళాబృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గజేంద్ర మోక్ష అలంకారంలో దర్శనమిచ్చిన మలయప్ప స్వామిని కనులారా దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అష్టదిక్పాలకులంతా శ్రీమహా విష్ణువును తమ భుజస్కంధాలపై, హృదయంలో కొలువుంచి సేవిస్తారనే భావనకు సర్వ భూపాల వాహనం ప్రతీకగా నిలుస్తుంది. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓసి.హెచ్. వెంకయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

### గణనాధునికి వైభవంగా...

# అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం



అష్టోత్తర శతకలశాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న ఉభయదారులు,అశేష భక్తజనం





పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

కాణిపాకం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన చిన్నశేషవాహనం,బంగారు పెద్ద శేషవాహనసేవ సందర్భంగా ఉభయదారులచే స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన కమ్మవ ంశస్థులు స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను నిర్వహించారు. వీరు రాష్ట్రంలోనే పేరొందిన ప్రముఖ కళాకారుల కోలాటాలు, చెక్కభజనలు, విచిత్ర వేషధారణ, పలు రకాల నృత్యాలు వంటి వైవిద్యభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, మంగళవాయిద్యాలు నడుమ స్థానిక మణికంఠేశ్వరాలయం నుండి సుమారు వెయ్యి కలశాలతో గ్రామపురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై వుంచి వేదపండితుల మంత్ర ఘోష నడుమ అష్టోత్తర శత కలశాలలోని పాలతో ఘనంగా అభిషేకించారు. అలాగే పలు రకాల సుగంధ ద్రవ్యాలతోనూ, పలు రకాల పండ్లుతో అభిషేకించి చతుర్వేద పారాయణం గావించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించి ప్రత్యేక పూజలు చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. ఈసందర్భంగా వేదపండితులు మంత్రపుష్పం గావించారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు,చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్మన్ శివశంకరి,ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి,స్థానిక మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు,రవి, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాల వేళ

## శ్రీవారి సేవలో గవర్నర్ జస్టీస్ నజీర్



తిరుమల,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవారిని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా తిరుమలకు వచ్చిన గవర్నర్‌కు ఆలయ మహా ద్వారం వద్ద టిటిడి ఈఓ రవిచంద్ర, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని తీతీర్థప్రసాదాలను అందుకున్నారు.




### గణనాధునికి మంత్రి మండిపల్లెచే...

# పట్టువస్త్రాల బహూకరణ



రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి



కాణిపాకం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర రవాణా, క్రీడలు, మరియు యువజన వ్యవహారాలశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు మంత్రి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్‌లతో కలసి పట్టువస్త్రాలను దేవస్థానం అతిథి గృహం నుండి ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వీటిని అర్చకులు స్వామి అమ్మవార్లకు అలంకరి ంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. పట్టువస్త్రాలను సమర్పించేందుకు వచ్చిన మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్‌లకు ఆలయ ఛైర్మన్ వి.మణి నాయుడు,ఈఓ పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారికి వేదాశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు, ఈకార్యక్రమంలో ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్, మండల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మండల అధ్యక్షుడు హరిబాబునాయుడు, పలువురు స్థానిక నాయకులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

**భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాదాన్యత : మంత్రి**

కాణిపాకం ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాదాన్యతనిస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాణిపాకం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కాణిపాకం ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాదాన్యతనిస్తోందని వెల్లడించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్సవాలు నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యేలు మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్, ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.




### ఏడాదిగా...

# ఎంపీడీవో లేకనే పరిపాలన

**-తిరుపతి రూరల్ పరిపాలన గాడితప్పిందా?**

**-సమస్యల ముసురులో 34 పంచాయతీలు**




తిరుపతి రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త : పుణ్యక్షేత్రం తిరుపతికి ఆనుకుని ఉన్న అతిపెద్ద మండలాల్లో ఒకటైన తిరుపతి రూరల్‌లో గత ఏడాది నుంచి రెగ్యులర్ ఎంపీడీవో లేకపోవడం స్థానిక పరిపాలనపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు 2.20 లక్షల జనాభా, లక్షల సంఖ్యలో ఓటర్లు, 34 గ్రామపంచాయతీలతో విస్తరించిన ఈ మండలంలో ఇన్చార్జి పాలన కొనసాగుతుండటంతో అభివృద్ధి పనులు మందగించినట్లు ప్రజలు, సిబ్బంది వర్గాలు చెబుతున్నాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పోస్టు ఖాళీగా ఉండటంతో గ్రామీణ పరిపాలనలో సమన్వయం దెబ్బతిన్నదని విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకమైన ఈ పదవి లేకపోవడం వల్ల పథకాల అమలు నుంచి పర్యవేక్షణ వరకు అనేక అంశాలు ప్రభావితమవుతున్నాయి.

**ఎంపీడీవో పాత్ర కీలకం...కానీ ఖాళీతో లోపాలు**

మండల స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో ఎంపీడీవో కీలక పాత్ర పోషిస్తారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌ల మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారు. కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు పర్యవేక్షణ, పంచాయతీల ఆర్థిక వ్యవహారాల నియంత్రణ, శానిటేషన్, తాగునీరు, రహదారుల నిర్వహణపై పర్యవేక్షణ, పీఎంఏవై, మనబడి-మన భవిష్యత్తు వంటి పథకాల అమలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, అధికారుల మధ్య సమన్వయం, ఫీల్డ్ మానిటరింగ్ ఈ బాధ్యతలు ఇన్చార్జి అధికారుల చేతుల్లో ఉండటంతో సమగ్ర పర్యవేక్షణ జరగడం లేదని స్థానికులు చెబుతున్నారు.

**గ్రామాల్లో సమస్యల పెరుగుదల:**

మండలంలోని పలు గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల సమస్యలు మళ్లీ తలెత్తుతు న్నాయని ఆరోపణలు ఉన్నాయి. వేసవి సమయం దగ్గరపడుతుండగా కొన్ని గ్రామాల్లో తాగునీటి కొరత సంకేతాలు కనిపిస్తున్నాయి. కాలువలు శుభ్రం చేయకపోవడం, చెత్త సకాలంలో తొలగించకపోవడం వల్ల దుర్వాసనలు, వ్యాధుల భయం పెరుగుతోంది. పలు కాలనీల్లో డ్రైనేజీ నిల్వలు, దెబ్బతిన్న రహదారులు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ప్రత్యేకంగా కొత్త కాలనీలు, విస్తరించిన గ్రామాల్లో ప్రణాళికాబద్ధ అభివృద్ధి లేకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నదని స్థానికులు అంటున్నారు.

**పరిపాలనా లోపాలు, సిబ్బంది ఆవేదన:**

మండల స్థాయిలో పరిపాలనా వ్యవహారాల్లోనూ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని సిబ్బంది వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శుల నుంచి చార్జ్ లిస్టులు ఆలస్యం డిజిటల్ సంతకాల జాప్యం కారణంగా ఫైళ్లు నిలిచిపోవడం వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం. ఈ పరిస్థితులు గ్రామస్థాయిలో సేవల అందింపుపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు. ఇంత పెద్ద మండలానికి పూర్తి స్థాయి అధికారి అవసరం. ఇన్చార్జి వ్యవస్థతో పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. తిరుపతి నగరానికి సమీపంలో ఉండటంతో వేగవంతమైన అభివృద్ధి అవసరమని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ లక్ష్యం దూరమవుతోందని అంటున్నారు. తిరుపతి రూరల్‌కు తక్షణమే రెగ్యులర్ ఎంపీడీవోను నియమించి పరిపాలనను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. సమర్థుడైన అధికారి బాధ్యతలు చేపడితే అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకుని, గ్రామీణ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# అధికార దుర్వినియోగంపై విచారణ జరిపించండి

**- చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణ రెడ్డి డిమాండ్**



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానంలో కార్య నిర్వహణ అధికారి మమత ఆధ్వర్యంలో జరుగుతున్న అధికార దుర్వినియోగంపైసమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దేవస్థానంలో జరుగుతున్న తతంగంపై ట్రస్ట్ బోర్డు సభ్యులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ ట్రస్ట్ బోర్డు పదవీ కాలం చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ తమకు దేవస్థానంకు సంబంధించి ఆస్తులు వివరాలు, వచ్చే ఆదాయం,కళ్యాణ మండప నిర్వహణ, వ్యాపార సముదాయాల ఆదాయ వ్యయాలు గూర్చి తాము ఎన్ని పర్యాయాలు ఈవోను ప్రశ్నించిన తమకు ఎటువంటి సమాధానం తెలపడం లేదని చెప్పారు. అసలు దేవస్థానం సంబంధించి అకౌంట్స్ తమకు ఎవరికీ తెలియదని, ఈ ఏడాదిలో ఒకసారి హుండీ లెక్కింపు చేపట్టారని కాగా ఈ హుండీ లెక్కింపు వివరాలు ఎవరికీ తెలప లేదని చెప్పారు. హుండీలో ఆదాయంగా లభించిన నగదును బ్యాంకులో ఏ డిపాజిట్ చేశారు అన్న అంశం కూడా తమకు తెలియదని ఆదినారాయణ రెడ్డి చెప్పారు. అలాగే గురువారం దేవస్థాన ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో జరిగిన అన్య మత వివాహంగూర్చి ప్రస్తావిస్తూ ఈ వివాహం అన్యమతస్తుల దేనని క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం ఈ వివాహం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి దేవస్థానం మండపాన్ని ఈవో మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ అయినావంక చంద్రయ్య ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రసీదు బుక్కును దేవస్థానంలో ఉంచకుండా వాచ్మెన్ రూముకు పరిమితం చేసిచంద్రయ్య ద్వారా దేవస్థానం కుసంబంధించి కళ్యాణ మండపాలను బుక్ చేసి ఆ నగదును ఎవరికి అందజేస్తున్నారో తమకు తెలియదని తెలిపారు. ఇటీవల రెండు వివాహాలకు ఒకే రోజున మండపాన్ని ఇవ్వడంతో వివాదం చెలరేగిందని దీనిని ఏదోలా సర్ది చెప్పాల్సి వచ్చిందని ఆయన అన్నారు. దేవస్థానం సంబంధించి ఏ విషయాన్ని ట్రస్టు బోర్డుకు తెలపరని ఏ విషయం అడిగినా మీరు దేవస్థానం వరకు చూసుకోండి మిగతా విషయాలు మీకు సంబంధం లేదంటూ తేల్చి చెప్పడం అనేక పర్యాయాలు జరిగిందని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గడువు ముగిసిన బోర్డుకు తెలియకుండానే మరో ఆరు నెలలు పొడిగించారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. అలాగే ట్రస్ట్ బోర్డుకు సంబంధం లేని వారిని దేవస్థానం పరిపాలన వ్యవహారాల్లో జోక్యం చేసుకునే విధంగా ఈవో ప్రవర్తన ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఈవోగా ఉన్న మమత వివిధ దేవస్థానాలకు ఈవోగా ఉండటంతో ఆమె సక్రమంగా విధులను నిర్వహించలేకపోతున్నారని ఈ విషయం దేవాదాయశాఖ అధికారులకు తెలిపినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దేవస్థాన అర్చకులు పెల్లేటి సునీల్ కుమార్ శర్మ, ట్రస్ట్ బోర్డు సభ్యులు పి ఆనంద నాయుడు, లీలా మోహన్ మధు, ఎం శాంతి, సుమతి తదితరులు పాల్గొన్నారు.



18 CTR 2:18 CTR 2.qxd 9/18/2026 11:08 PM Page 1



## రైతుల పక్షపాతి సిఎం చంద్రబాబు

**– యూనిట్ ఇన్‌చార్జ్ బాలు**



**శాంతిపురం, సెప్టెంబర్ 18ప్రభాతవార్త**

సిఎం చంద్రబాబునాయుడు రైతుల పక్షపాతి అని సొన్నేగానిపల్లి యూనిట్ ఇన్‌చార్జ్ బాలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ఎస్‌కెలో రైతులకు 442 యూరియా బస్తాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునేగౌడు, రెస్కో డైరెక్టర్ అనసూయ, రైతులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**– ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

**శాంతిపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ప్రభుత విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం నడింపల్లి, కోనేరుకుప్పం పంచాయతీల్లో జరిగిన సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రస ంగిం చారు. సిఎం చంద్రబాబునాయుడు కుప్పం అభివృద్ధే నినాదంగా రేయింబగళ్లు పనిచేస్తున్నారన్నారు. కుప్పం ప్రజలకోసం ఏమి చేసేందుకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మండలంలో అన్ని స్థానాలు కైవశం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,సిఎం పిఎ శ్రీకాంత్, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, గోపాల్, మణి, గిరిధర్, చంద్ర, చలపతి, బసవరాజు, రుద్రప్ప, అర్జునప్ప, గోవిందరాజులు, నాగరాజు, మాజీసర్పంచ్‌చంద్రపాల్గొన్నారు.



## పారిశుద్ధ్యం..వీధిదీపాలపై ప్రత్యేక దృష్టి

**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

స్థానిక తొమ్మిదో వార్డు మోడల్ కాలనీలో పారిశుద్ధ్యం, వీధిదీపాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని స్థానిక తెదేపా మైనార్టీ నేత గనిఉల్లా పేర్కొన్నారు. వార్డులో వీధిదీపాలు లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యగా వీధిదీపాల మరమ్మత్తులు చేయిస్తున్నట్లు చెప్పారు. అలాగే డ్రైన్లలో మురుగునీరు నిల్వ లేకుండా చూడడంతో పాటు దోమలు ప్రబలకుండా కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నట్లు చెప్పారు.

## కాణిపాకంలో నేడు (శనివారము)

**ఉదయం : అభిషేకం మరియు చిలకవాహనం సేవ**
**ఉభయదారులు: కాణిపాకం ఆర్యవైశ్యులు.**
**రాత్రి : వృషభవాహనసేవ**

ఉభయదారులు : కాణిపాకం, సంతపల్లె, మారేడుపల్లె, ముదిగోళం, చిత్తూరు శాలివాహన వంశస్థులు. సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు మునస్వామి,చిత్తూరు, ప్రవచనము, 11 గంటల నుండి 12 గంటల వరకు చిరంజీవి భాగవతార్, కుప ్పం, 12 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్.పూర్ణిమ, తిరుచానూర్, 1 గంటల నుండి 2 గంటల వరకు కె.గంగాధరం, నెల్లూరు, కె.సుబ్రమణ్యం వారిచే భక్తికీర్తనలు, అన్నమయ్య కీర్తనలు, 2 గంటల నుండి 3 గంటల వరకు కాంక్షితశ్రీ బెంగుళూరు వారిచే కూచిపూడి, 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దేవస్థానం వారిచే హరికథ, సాయంత్రం 5 గంటల నుండి 5 గంటల వరకు ఎన్.హర్షిణి, ఆనందమయి నృత్యాలయం, 5 గంటల నుండి రాత్రి 6 గంటల వరకు సాంప్రదాయ కూచిపూడి కళాక్షేత్రం నెల్లూరు, 6 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు సత్యసాయి నాట్యాలయం బెంగుళూరు, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు మంజుల ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ 8 గంటల నుండి 9 గంటల వరకు ఉమానాని శ్రీనివాస భజనమండలి వారిచే కూడిపూడి, భరతనాట్యం, 9 గంటల నుండి 11 గంటల వరకు కె.నారాయణరెడ్డి, వేణుగోపాలస్వామి కల్చరల్ అకాడమి, 11 గంటల నుండి అర్ధరాత్రి 1 గంటల వరకు ఆర్.మునిసాయి తొట్టంబేడు వారిచే నాటకము, గ్రామోత్సవం ప్రారంభమైనప్పటి నుండి భజనలు, కోలాటాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు.

## ఇక స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ పలమనేరు




**పలమనేరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

పలమనేరు మున్సిపాల్టీలో సేవాసంకల్ప అభియాన్‌లో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ పలమనేరు నిర్వహిస్తున్నట్లు కమీషనర్ లోకేష్ వర్మ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా మహిళలు రంగు రంగల ముగ్గలతో దీపాలు వెలిగించి పరిశుభ్రతకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ నెల 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణాన్ని అతి సుందరంగా ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దుతామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రతపై ఇంటింటికీ వెళ్ళి అవగాహన కల్పిస్తామని తెలిపారు. గృహస్తులు తమ ఇళ్ళతో పాటు పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. స్వచ్ఛత అనేది కేవలం మున్సిపాల్టీ భాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని వివరించారు. ప్లాస్టిక్ నిషేదం తప్పక అమలు చేయాలని తడిచెత్త. పొడిచెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. చెత్తను, మిగిలిన ఆహార పదార్థాలు మురుగు కాలువల్లో బహిరంగ డ్రైన్లలో వేయవద్దని సూచించారు. స్వచ్ఛ పలమనేరు, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ పలమనేరు, స్వచ్ఛ ఆరోగ్య పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## విద్యుద్ఘాతంతో మెకానిక్ మృతి

**పలమనేరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

విద్యుద్ఘాతంలో వినాయక (30) అనే మెకానిక్ మృతిచెందాడు. పలమనేరు మున్సిపాల్టీ పరిధిలోని గడ్డూరుకు చెందిన వినాయక పలమనేరులో ఓ వాటర్ సర్వీస్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం ఓ వాహనానికి వాటర్ సర్వీస్ చేస్తుండగా ప్రమాదవశాత్తు వాటర్ పైపుకు కరెంటు సరఫరా అయింది. దీంతో విద్యుద్ఘాతంలో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని శవ పరీక్షకు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు వినాయకకు 6 నెలల క్రితం వివాహమైంది. మరిన్ని వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది.

## పీఎం కిసాన్ రైతులకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి.

**చిట్వేలి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**



మండలంలోని రైతులందరూ పీఎం కిసాన్ తదుపరి విడత నగదు పొందేందుకు తప్పనిసరిగా ఏపీఎఫ్ఆర్ లో ఫార్మర్ ఐడీ కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి జి. సుధాకర్ తెలిపారు.శుక్రవారం తాను మాట్లాడుతూ పీఎం కిసాన్ లబ్ధిదారులు మరోసారి ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ ఐడీ లేని వారు, ఈకేవైసీ పూర్తి చేసుకోని రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని కోరారు.ఈకేవైసీని మీసేవ, సీఎస్‌సీ కేంద్రాల్లో కూడా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. పీఎం కిసాన్‌తో పాటు రైతులకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి అవుతుందని పేర్కొన్నారు. ఫార్మర్ ఐడీ కోసం రైతులు ఆధార్ జిరాక్స్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్, పట్టాదారు పాస్‌బుక్ తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని మండల వ్యవసాయ అధికారి జి.సుధాకర్ సూచించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు పలువురు చేయూత

**చిట్వేలి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**



చిట్వేలి గ్రామంలోని సింగనమల వీధిలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదం లో ఇంటితో పాటు సర్వం కోల్పోయిన టంగుటూరి మస్తాన్ కుటుంబ సభ్యులకు శుక్రవారం పలువురు ఆర్థిక సాయం అం దించారు. వీరిలో కూడా ఛైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి ముక్కా ఫౌండేషన్ తరపున 50వేల రూపాయల చెక్కును స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో కలిసి బాధిత కుటుంబానికి అందించారు. పక్కా గృహంతో పాటు, ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రాజుకుంట నివాసి, మండల జనసేన యువ నాయకులు అనాల సునీల్ కుమార్ స్థానిక రెవెన్యూ అధికారి నరసింహారావు చేతుల మీదుగా 10000 రూపాయల నగదు, బియ్యం బస్తా, కూరగాయలను బాధితులకు అందించి అండగా నిలిచారు. ప్రభుత్వం తరపున వీరికి వీలైన సహాయం అందించాలని అనాల సునీల్ ఎంఆర్ఓ ను కోరారు. వీరితో పాటు చిట్వేలి హెల్ప్ లైన్ సొసైటీ వ్యవస్థాపకులు మన్నూరు భాస్కర్ రెడ్డి సంస్థ తరపున 5000 రూపాయల ను సాయంగా ప్రకటించారు. అంతేకాక మానవతా సంస్థ సభ్యుల పిలుపుతో పలువురు మానవతా దృక్పథంతో సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదినేని కనకరాజు, పగడాల శివ, మాదినేని రాజా, కూటమి నాయకులు గుత్తి నరసింహ,నానవాల నాగార్జున, మాదాసు నరసింహ,బొంతల నాగేశ్వర, సీనియర్ అసిస్టెంట్ మహేశ్వర రెడ్డి, వీఆర్వో సునీల్ పాల్గొన్నారు.



## కుప్పం అర్బన్ సిఐగా జి.టి.నాయుడు

**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

కుప్పం అర్బన్ సి.ఐ.గా జి.టి. నాయుడును నియమిస్తూ జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శుక్రవారం అర్బన్ సి.ఐ.గా జిటి నాయుడు బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇదివరకు విజయవాడ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)లో విధులు నిర్వహించారు. కుప్పం అర్బన్ సిఐగా ఇదివరకు రెండుసార్లు కుప్పంలో పనిచేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ కుప్పంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ద్రవిడ వర్సిటీ స్నాతకోత్సవం వాయిదా

**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ద్రవిడ వర్సిటీలో ఈనెల 22వతేది నిర్వహించదలచుకున్న 3-15వ స్నాతకోత్సవ వేడుకలను వాయిదా వేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్ తెలిపారు. పరిపాలన పరమైన కారణాల వద్ద స్నాతకోత్సవం కార్యక్రమం వాయిదా వేశామన్నారు. తదుపరి స్నాతకోత్సవం నిర్వహణ తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## కుప్పంలో వందశాతం స్ట్రైక్‌రేట్‌తో గెలుపే లక్ష్యం

**– ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త స ఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేర కు కుప్పం నియోజకవర్గంలో స్థానిక ఎన్ని కల్లో వందశాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించడమే లక్ష్యమని ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొ న్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధి కమతమూరులోని శ్రీ వినాయక ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం మున్సిపాలిటీ, ఎంపిటిసి, జడ్పీటిసి, పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని చెప్పి ఓట్లు అడుగుతామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కుప్పానికి 10వేల కోట్లతో సిఎం చంద్రబాబు పరిశ్రమలు తెచ్చారని తద్వారా ప్రత్యక్ష,పరోక్షంగా ఎనభైవేలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. 3500కోట్లతో కృష్ణాజలాలు తెచ్చి రైతుల కళ్లల్లో ఆనందం నింపారన్నారు. వీటితో పాటు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. ప్రజలు కూడా తమకు మేలు చేస్తున్న సిఎం చంద్రబాబును మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మాజీ ఎంపిపి డాక్టర్ వెంకటేష్, స్థానిక నాయకులు పిఎం శివ, రామచంద్రప్ప, చలపతి, వినోద్, రాజా పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో పార్టీ పతాకావిష్కరణ చేశారు.

## కుప్పంలో రెండు రైళ్లకు స్టాపింగ్.. సిఎంకు కృతజ్ఞతలు

కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త కుప్పం మీదుగా తిరిగే దాదర్ – వాస్కోడిగామా, పాండిచ్చేరి, – వేలాంగణి రైళ్లకు కుప్పంలో స్టాపింగ్‌ను రైల్వే ఉన్నతాధికారులు కేటాయించారు. తద్వారా కుప్పం నుంచి ముంబై, గోవా, పాండిచ్చేరి, వేలాంగణి ప్రాంతాలకు ప్రజలు వెళ్లవచ్చు. కుప్పం ప్రాంత ప్రజలు చాలాకాలంగా ఎదురుచూస్తున్నఈ రైళ్ల స్టాపింగ్‌కై సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం అందించిన నేపథ్యంలో కేంద్రమంత్రి తక్షణం స్పందించి రైళ్ల స్టాపింగ్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ స ందర్భంగా సిఎం చంద్రబాబునాయుడుకు సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## జననాయకుడుతో సమస్యల పరిష్కారం

**– పికెఎం ఉడాఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు**

**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం తెదేపా కార్యాలయంలోని జననాయకుడు పోర్టల్ ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తోందని పికెఎం ఉడాఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం చేపట్టి ప్రజలనుంచి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో ప్రతి అర్జీని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారంకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అర్జీలను త్వరగా పరిష్కరించాలని సూచించారు.

## కెజిఎఫ్ ఎమ్మెల్యేను కలసిన కాంగ్రెస్ నేతలు

**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



కర్ణాటకలోని కెజిఎఫ్ ఎమ్మెల్యే రూపమ్మను శుక్రవారం కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆవుల గోపి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. త్వరలో ఎపిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రచారం చేపట్టాలని వారు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునస్వామి, డిసిసి కార్యదర్శులు ఇమ్రాన్ బాషా, నిజాముద్దీన్, జిల్లా మైనార్టీ నేతలు ఇర్ఫాన్, రహంతుల్లా పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెబుదాం

**– కడ సభ్యుడు రాజ్‌కుమార్**

**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని చెప్పి వారి మద్దతు మరింత పొందుదామని కడసభ్యుడు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఏడో వార్డు తంబిగానిపల్లిలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం మున్సిపాలిటీని సిఎం చంద్రబాబు అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. వీటితో పాటు సూపర్ సిక్స్ పథకాలు అందిస్తున్నారన్నారు. దీన్ని ప్రజలకు విస్తృతంగా తెలపాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి నబీ, మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్, మాజీ ఎంపిటిసి నాగేంద్ర, పార్టీ అధ్యక్షుడు అరుణాచలం, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి..సంక్షేమం సిఎం చంద్రబాబుకే సాధ్యం

**– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం**



**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సిఎం చంద్రబాబునాయుడుకే సాధ్యమని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శుక్రవారం కొటాలూరు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేయాలన్నారు. సిఎం చంద్రబాబు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఇవ్వని హామీలు సైతం సిఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివ ం, కార్పోరేషన్ డైరెక్టర్ శరవణ, మాజీ సర్పంచులు రాజేంద్రన్, సంజీవి, పార్టీ అధ్యక్షుడు పొన్నువేలు, ఐటిడిపి అధ్యక్షుడు గుణశేఖర్,మాజీ ఎంపిటిసి కృష్ణమూర్తి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## డిఇఒచే పాఠశాలలు..హాస్టళ్ల తనిఖీ

**శాంతిపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**



జిల్లా విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ శుక్రవారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈసందర్భంగా దండికుప్పం, ఎపి మోడల్ స్కూల్, రాళ్లబూదుగూరు, కెజిబివి స్కూల్, బాలయోగి గురుకులం పాఠశాల, హాస్టళ్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థు ల విద్యా ప్రగతి, విద్యా కార్యక్రమాల అమలు, హాస్టళ్లలో వసతులు పరిశీలించి తగు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఇఒ2 చంద్రమ్మ, హెచ్ఎంలు, హాస్టళ్ల వార్డెన్లు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,**

## కాణిపాకం ఆలయానికి నాలుగు లక్షలు విరాళం



**కాణిపాకం, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో అమలవుతున్న వివిధ పథకాలకు ఓ భక్తుడు శుక్రవారం 4 లక్షలు రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు చిత్తూరుకు చెందిన తేజస్ డైరీ అధినేత నీరజాక్షులునాయుడు అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రెండు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఛైర్మన్ వి.మణి నాయుడుకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, పాలకమండలి సభ్యులు నాగరాజునాయుడు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాలలు

**చిత్తూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**



చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావులు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కరించడానికి పూనుకున్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడానికి ఉపక్రమించగా చిత్తూరులోనే వున్న ఎంపీ దగ్గుమళ్ళ ఎమ్మెల్యే నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పరిశీలించి అధికారులతో చర్చించి పరిష్కరించ దగ్గ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే సమస్యలు పరిష్కరించకుంటే ఈ విషయంపై తమకు నివేదికలు అందించాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై 37 వినతులు ఎంపీ, ఎమ్మెల్యేలకు అందాయి. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ అముద, మున్సిపల్ ఎంఇ చంద్రశేఖర్‌రెడ్డి, తహసిల్దారు కళ్యాణి, ఎంపిడిఓ శ్రీనివాసులు, తులసీ, ఇతర అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడి జన్మదినం



**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

ప్రధాని మోడి జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం చిత్తూరు పొన్నియమ్మన్ అంజనేయ గుడిలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆశీర్వాద దీపం వెలిగించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రధాని మోడి ప్రజా నాయకుడిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని, అలాగే ఈ పాతికేళ్ళ కాలంలో సిఎంగా, ప్రధానిగా నరేంద్రమోడి దేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యురాలు ఎన్‌పి దుర్గా రామకృష్ణ, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా జిమ్మిక్కులు సాగవు

**పెనుమూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఓటమి తప్పదని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ ఎంపిపి వీరపల్లి హరిబాబునాయుడు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రస్తుత మాజీ సిఎం అయిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో వైకాపా నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో నిబంధనలకు తూట్లు పొడిచి పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని దౌర్జన్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులను బయటికి రాకుండా, నామినేషన్లు సైతం దాఖలు చేయనీయకుండా, ఏకపక్షంగా ఏకగ్రీవం చేసుకుని పదవులు లాక్కున్నారన్నారు. అధికారంలో వున్న సమయంలో ఎన్నికలను ఏకగ్రీవం చేయాలని, అధికారం కొల్పోయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు జరిగితే అక్కడి నాయకులుపై వేటు తప్పదని మాజీ సిఎం వైఎస్ జగన్ చెప్పడం ఆయనకే చెల్లుబాటు అవుతుందన్నారు. తమ అధినేత, సిఎం నారా చంద్రబాబునాయుడు చకేసిన అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజల నాడీ తెలుసుకునేందుకు ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల మద్దతుతోనే గెలవాలని పార్టీ నేతలకు సూచనలు ఇచ్చారని, ఇదే తమ అధినేత రాజకీయ నైతిక విలువలకు నిదర్శనం అన్నారు.

## ఆదాయాభివృద్ధిలో చిత్తూరు జిల్లా అగ్రస్థానం

**– సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ హరిప్రసాద్**

**చిత్తూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** ఆదాయాభివృద్ధిలో చిత్తూరు జిల్లాను అగ్ర స్థానంలో తీసుకెళ్ళే విధంగా మహిళల ఆర్థికాభివృద్ధికి విరివిగా రుణాలు మం జూరు చేయూలని సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ హరిప్రసాద్ అన్నారు. సెర్ప్ బ్యాంకు లింకేజీ, జీవనోపాధి కార్యక్రమాలపై సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ హరిప్రసాద్, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, ఐబి అడిషనల్ డైరెక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, లైవ్ స్టాక్ డైరెక్టర్ కులశేఖర్, ఐబి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రమేష్ గురు, శుక్రవారాల్లో జిల్లాలోని వివిధ మండలాల్లో గ్రామ సంఘాల్లో అమలు అవుతున్న జీవనోపాధి, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు తవణంపల్లి మండలం నల్లిశెట్టిపల్లి గ్రామం, గంగవరం మండలంలోని శ్రీ సాయి గ్రామసమాఖ్య పరిధిలోని సంఘ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆదాయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా సంఘ సభ్యులకు కలుగుతున్న ప్రయోజనాలు, కార్యక్రమాల అమలు తీరును వారు అడిగి తెలుసుకున్నారు. అలాగే సంఘ సభ్యులు పొందిన బ్యాంకు లింకేజీ, ఉన్నతి, శ్రీనిధి, కమ్యూనిటి ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్(సిఐఎఫ్) తదితర ఆర్థిక సహాయాల వినియోగం, వాటి ద్వారా చేపట్టిన జీవనోపాధి కార్యక్రమాలపై సంఘ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేద మహిళ సంఘ సభ్యులకు స్థిరమైన ఆదాయ వనరులు కల్పించేందుకు నిర్ధేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. అలాగే అంతర్గత పొదుపులు, రుణాల వినియోగం, అక్వాకల్చర్(కోరమీనుల పెంపకం), మహిళా ఎంటర్‌ప్రైజెస్, పిఎంఎఫ్ఎంఇ, పిఎంఇజిపి వంటి పథకాల ద్వారా మహిళా సంఘ సభ్యులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు మరింత పెంచే అంశాలపై అధికారులు చర్చించారు. అలాగే సంఘ సభ్యులు ఇన్సూరెన్స్, లైవ్‌స్టాక్ ఇన్సూరెన్స్, పాల ప్రగతి కేంద్రాల అభివృద్ధి, ఫామ్, నాన్‌ఫామ్ జీవనోపాధి కార్యక్రమాలు, ఆస్తుల అసెస్ ట్యాగింగ్, పుస్తకాల నిర్వహణ, మొబైల్ యాప్ ద్వారా రుణ అభ్యర్థన నమోదు, రుణాల రీపేమెంట్ విధానం తదితర అంశాలపై క్షేత్ర స్థాయిలో ఈ సందర్భంగా అధికారులు సమీక్షించారు.

## ఐటిఐల్లో 6వ దఫా అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో ఆరవ దఫా ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్, కన్వీనర్ ఎం.రవీంద్రరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమకు అందుబాటులో వున్న ప్రభుత్వ ఐటిఐల్లో ప్రవేశాల కోసం శుక్రవారం నుడి 22వ తేదీ మధ్యాహ్నం 1 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోపు పూర్తి చేస్తామని, అభ్యర్థులు అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి వుంటుందన్నారు.

## పక్కాగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**– జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**

**చిత్తూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 25వ తేదీన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంను పక్కాగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ ఛాంబర్‌లో శుక్రవారం డిఆర్ఓ మోహన్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డితో కలిసి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడానికి పక్కా ఏర్పాట్లు చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంను విద్యాశాఖ, సమగ్రశిక్ష, స్త్రీ శిశు సంక్షేమశాఖ, మున్సిపల్ కమీషనర్లు, 104, 108 సిబ్బంది, సంక్షేమ శాఖలు, ఇంటర్మీడియేట్ విద్యాశాఖ, జిల్లా పరిషత్, సమాచార పౌరసంబంధాల శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, గ్రామ సచివాలయ అధికారులు పరస్పర సమన్వయంతో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 4,484 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,10,910 మంది పిల్లలు, విద్యార్థులు వున్నారని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. 1-2 సంవత్సరాల పిల్లలకు 200 మిగ్రా మాత్ర, 2-19 సంవత్సరాల వారికి 400 మిగ్రా మాత్ర పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని కోరారు.

# సమతుల్య ఆహారంతో ఆరోగ్యవంతమైన జీవనం

## టాటా ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ సంధ్యా

తిరుపతి విద్య సెప్టెంబర్ 18 (ప్రభాత వార్త)



సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని టాటా ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ సంధ్యా సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా తిరుపతి అర్బన్ ఐసీడీఎస్ ఆరోగ్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన వైవిధ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్ సంధ్యా సూచించారు. రోజువారీ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు తదితర పోషకాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రాసెస్డ్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.టాటా ట్రస్ట్ ప్రోగ్రాం లీడర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రక్తహీనతతో పాటు పిల్లల్లో ఎస్ఏఎం, ఎంఏఎం సమస్యలపై అవగాహన కల్పించారు. పిల్లల ఎత్తుకు తగిన బరువు ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణులు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వడంతో పాటు, ముందస్తు ప్రసవాలను నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. శిశువు పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలలు పూర్తయిన వెంటనే అనుబంధ పోషకాహారం అందించాలని సూచించారు.టాటా ట్రస్ట్ డైటీషియన్ మాట్లాడుతూ శరీరానికి శక్తి, పెరుగుదల, రక్షణ అందించే అన్ని రకాల పోషక పదార్థాలను ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవాలని తల్లులకు సూచించారు.వన్‌స్టాప్ సెంటర్ లీగల్ అడ్వైజర్ రోజా రమణి మాట్లాడుతూ నిరాదరణకు గురైన మహిళలు, కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్న వారు వన్‌స్టాప్ సెంటర్‌ను ఆశ్రయిస్తే కౌన్సెలింగ్ అందిస్తామని తెలిపారు. అవసరమైన వారికి వసతి కల్పించడంతో పాటు సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.సీడీపీఓ సుధారాణి మాట్లాడుతూ అక్టోబర్ 8 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలను నిర్వహించి, తల్లులకు పోషకాహారంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హైమావతి, మాధురి, శ్రీదేవి, టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ వరలక్షి  ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి.!

జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

రామచంద్రాపురం, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):



ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమ్మపల్లిలో రీ సర్వేలో ఏర్పడిన భూ వివాదాన్ని ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి, భూ యజమానులను విచారణ చేశారు. రైతుల భూ సమస్యలపై రికార్డులను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ మధుసూదన్ రావును ఆదేశించారు. కొత్త నెన్నూరు సమీపంలో నూతనంగా నిర్మించదలచిన 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌కు సంబంధించిన భూ సేకరణ భూములను పరిశీలించారు. అదేవిధంగా నెన్నూరు స్వర్ణగ్రామ కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా పించన్ల నూతన దరఖాస్తులను, ఆన్‌లైన్ ప్రక్రియలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని చెప్పారు. స్వర్ణగ్రామ కార్యాలయానికి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే మండలంలోని రాయలచెరువును సందర్శించి, గుండోడికనుమ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పులిరామ్ సింగ్, ఆర్ఎస్ డిటి అమృత, ఎస్ఐ భక్తవత్సలం, డిప్యూటీ ఎంపిడిఓ తేజోవతి, డిప్యూటీ సర్వేయర్ తరుణ్, విఆర్ఓ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన ర్యాలీ

తిరుపతి విద్య సెప్టెంబర్ 18 ప్రభాత వార్త



శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. భీమన్న సూచనల మేరకు ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణ సంరక్షణపై విద్యార్థినుల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓజోన్ పొర సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా కళాశాల వృక్షశాస్త్ర, పర్యావరణ శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు ర్యాలీలో పాల్గొని ఓజోన్ పొర పరిరక్షణ ఆవశ్యకత, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ కె. సాయికుమారి మాట్లాడుతూ భూమిపై జీవరాశుల మనుగడకు ఓజోన్ పొర ఎంతో కీలకమన్నారు. ఓజోన్ పొర క్షీ ణతకు దారితీసే కాలుష్య కారకాల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని సూచించారు. వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ చర్యలను చేపట్టాలని కోరారు. చెట్ల పెంపకం, కాలుష్య నియంత్రణ, పర్యావరణహిత జీవన విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు సహకరించాలన్నారు.విద్యార్థినులకు ఓజోన్ పొర ప్రాధాన్యత, దాని క్షీ ణత వల్ల కలిగే పర్యావరణ ప్రభావాలపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహనను సమాజంలోకి తీసుకెళ్లడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని అధ్యాపకులు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పర్యావరణ పరిరక్షణ సంబంధించిన నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి. జ్యోతి, డాక్టర్ భద్రమణి, డాక్టర్ విద్యుల్లత, డాక్టర్ సునీత, డాక్టర్ కె. శిరీష, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ వరప్రసూన, డాక్టర్ యామిని, జ్ఞాన ప్రసూన, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ దివ్యవాణి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ శ్యామల, డాక్టర్ పుష్పలత, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ చంద్రశేఖర్,సుధాకర్ తో పాటు కార్యాలయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యం

### తిరుపతి విమానాశ్రయంలో 'యాత్రి సేవా అభియాన్-2026'

రేణిగుంట, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:

తిరుపతి విమానాశ్రయంలో యాత్రికుల కు మరింత మెరుగైన సేవలు అందిం చేందుకు 'యాత్రి సేవా అభియాన్- 2026' కార్యక్రమాన్ని సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 10వ తేదీ వరకు నిర్వ హించనున్నట్లు విమానాశ్రయ అధికారు లు తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగనుంది.తిరుమల యాత్రికులు, పర్యాటకులకు సేవలందించే ప్రధాన ద్వారంగా ఉన్న తిరుపతి విమానాశ్రయంలో పరిశుభ్రత, సౌకర్యాలు, భద్రత, సాంకేతిక సేవలు, ప్రయాణికుల సౌలభ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. 24 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో అంశంపై సమీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విమానాశ్రయంలో పరిశుభ్రత, తాగునీటి వసతులు, మరుగుదొడ్లు, వీల్‌చైర్ సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, ట్యాక్సీ-ఆటో సేవలు,ప్రయాణికుల రాకపోకలు, ఉచిత వైఫై, డిజిటల్ చెల్లింపులు, భద్రత, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలను పరిశీలించనున్నారు. మహిళలు, చిన్నారులకు అనుకూలమైన సౌకర్యాలతో పాటు వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, విద్యుత్ పొదుపుపైనా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు.అలాగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించనున్నారు. సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని 'అతిథి దేవో భవ' అనే సందేశంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యాటక ప్రోత్సాహక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

## పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### భక్తుల సేవలో చంద్రగిరి పోలీసులు: డిఎస్పీ ప్రసాద్

చంద్రగిరి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



పటిష్ట బందోబస్తు నడుమ శ్రీవారి బ్రహ్మోత్సవాలను ప్ర శాంతంగా ముగించడంలో చంద్రగిరి పోలీసులు తమ వంతు సేవలందించ నున్నట్లు డిఎస్పీ ప్రసాద్ తెలిపారు. శని వారం తిరుమలలో శ్రీవారి గరుడ వాహన సేవను పురస్క రించుకుని శుక్రవారం ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేర దికు.. పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆయన విధులను కేటాయించారు. ఈ మేరకు చంద్రగిరిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన (డిఎస్పీ) పర్యవేక్షణలో నలుగురు సిఐలు, 10 మంది ఎస్ఐలు, 150 మంది పోలీసులతో గరుడ వాహన సేవకు హాజరయ్యే భక్తుల రక్షణ కొరకు విధులు కేటాయించినట్లు తెలిపారు. శ్రీవారిమెట్టు మార్గంలో గరుడ వాహనసేవ రోజున ట్రాఫిక్ సమస్య, పార్కింగ్ సమస్య, కాలినడకన వెళ్ళే భక్తులకు రక్షణ వంటి అనేక అంశాలలో భక్తులకు సేవలందించడంలో పోలీసులు నిమగ్నమవుతారని అన్నారు. శ్రీవారి భక్తులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం...ఎమ్మెల్యే పులివర్తి నాని

### -ప్రజా దర్బార్‌లో ఆరు మండలాల నుంచి వినతులు స్వీకరణ

తిరుపతిరూరల్,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎలా ంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వపాలనలో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని స్పష్టం చేశారు. తిరుపతిరూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్‌లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాని అధ్యక్షతన నిర్వహించిన ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ప్రజలు భారీగా హాజరయ్యారు. తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన ప్రజలతో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడి వినతులను శ్రద్ధగా విన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన పలు సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి సమస్యకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే నాని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తిరుచానూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మౌనిక మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పారంపండ్ నిర్మాణాలతో భూగర్భ జలాలు పెంపొందగలవు.!

జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

రామచంద్రాపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



పారంపండ్ నిర్మాణాలతో భూగర్భ జలాలు పెంపొందగలవని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం విబిజి రామ్‌జి పథకంలో భాగంగా కమ్మపల్లిలోని మునిరత్నం నాయుడు పొలంలో నిర్మిస్తున్న పారం పండ్‌ను ఆయన పరిశీలించి, శ్రామికు లతో ముచ్చటించారు. పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పని దినాలను 125 రోజుల ను ండి 150 రోజులకు పెంచాలని శ్రామికులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాను. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళాతామని హామీ ఇచ్చారు. ఉపాధి శ్రామికులకు అందుతున్న రోజూవారీ వేతనాన్ని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి మద్దిలేటి, ఎంపిడిఓ పులిరామ్ సింగ్, తహశీల్దార్ మధుసూదనప్ రావు, డిప్యూటఅఈ ఎంపిడిఓ తేజోవతి, ఏపిఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

విజయపురం, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:

విజయపురం ప్రభుత్వ ఐటీఐలో 2026-27 సంవత్సరానికి గాను 3వ విడత అడ్మిషన్లు కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.భైరవుడు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ట్రేడ్‌లలో మిగిలిన సీట్ల కొరకు ఈ నెల 18 నుంచి 22 తేదీ మధ్యాహ్నం 1 గంట లోపు ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో కాని, సర్టిఫికెట్స్ నకలు కాపీలతో ప్రభుత్వ ఐటీఐలో నేరుగా సమర్పించాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 22 తేదీ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి మెరిట్ ప్రతిపదికన అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నూతన రెక్టార్ ప్రొఫెసర్ చంద్రాయుడు కు ఘన సన్మానం

తిరుపతి విద్య, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) నూతన రెక్టార్‌గా నియమితులైన ప్రొఫెసర్ ఎన్. చంద్రాయుడును ఎస్వీయూ ఎన్.ఎం.ఆర్. అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ప్రొఫెసర్ చంద్రాయుడును కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఎస్వీ యూనివర్సిటీ విద్యా, పరిశోధన రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేలా నూతన రెక్టార్ ప్రొఫెసర్ చంద్రాయుడు కృషి చేయాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.తనను సన్మానించిన ఎన్.ఎం.ఆర్. అసోసియేషన్ సభ్యులకు ప్రొఫెసర్ చంద్రాయుడు కృతజ్ఞతలు తెలిపారు.విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎన్.ఎం.ఆర్. అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నగొట్టిగల్లు జూనియర్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన

చిన్నగొట్టిగల్లు , సెప్టెంబరు 18, ప్రభాతవార్త:



చిన్నగొట్టిగల్లు సిద్దరామిరెడ్డి జూనియర్ కళాశాలలో శుక్ర దివారం హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి, నివారణ మార్గాలు, అపోహలు-నిజాలపై విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవీ సోకిన వారిపట్ల వివక్ష చూపకుండా వారిని ఆదరించాలని, వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నిర్వాహకులు సూచించారు. ముఖ్యంగా యువత హెచ్ఐవీ నివారణపై అవగాహన పెంచుకుని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన

విజయపురం, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:



నగరి ప్రాజెక్టు అధికారి సీడీపీవో ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో విజయపురం మండలంలోని పన్నూరు సచివాలయంలోని పన్నూరు విలేజీ అంగన్‌వాడీ కేంద్రంలోపోషణ మాసోత్సవకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు ఆరోగ్యకరమైన పోషకాహారంతో పాటు పరిశుభ్రతపైఅవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.లక్ష్మి, శ్యామల, అంగన్‌వాడీ కార్యకర్తలు కల్పన, నిర్మల, శాంతి, నదియ, పలువురు తల్లులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మీ సమస్య చెప్పండి.. పరిష్కారం చూపిస్తాం

తిరుపతి విద్య, సెప్టెంబర్ 18 ప్రభాత వార్త



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు శనివారం జనవాణి కార్యక్ర మం నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించనున్నారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లేందుకు జనవాణిని వేదికగా వినియోగించుకోవచ్చు. వ్యక్తిగత సమస్యలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలపై కూడా వినతులు సమర్పించవచ్చు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారు.జనవాణి కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు హాజరుకానున్నారు. దీంతో ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకెళ్లే అవకాశం కలగనుంది.ప్రతి నెల మొదటి, మూడో శనివారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## బ్రహ్మోత్సవాల్లో సిఆర్ఎస్ మహిళా ఉద్యోగుల కోలాటం

### ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రదర్శనలు ఇవ్వాలి: సీడబ్ల్యూఎం ఆనంద్

రేణిగుంట, సెప్టెంబరు 18: ప్రభాతవార్త:



తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిసారిగా కోలాట ప్రదర్శనకు అవకాశం దక్కించుకుని భక్తులను ఆకట్టుకున్న క్యారేజ్ రిపేర్ షాప్ (సీఆర్ఎస్) మహిళా ఉద్యోగులను సీడబ్ల్యూఎం ఆనంద్ అభినందించారు.రైల్వే ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ హిమజా బాయ్ ఆధ్వర్యంలో 'శ్రీవారి అనుదర్శన' బృందంగా ఏర్పడిన మహిళా ఉద్యోగులు ఈ నెల 15న పెద్దశేష వాహన సేవలో కోలాట ప్రదర్శన నిర్వహించారు. నాలుగు నెలలపాటు సాధన చేసి బ్రహ్మోత్సవాల్లో ప్రదర్శన ఇచ్చిన బృందం టీటీడీ ప్రశంసలు అందుకుంది. శుక్రవారం సీడబ్ల్యూఎం ఆనంద్‌ను బృంద సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సి ఆర్ యస్ కు మంచి పేరు తీసుకువచ్చినందుకు ఆయన వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ఇచ్చి సీఆర్ఎస్‌కు మరింత ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షి  ంచారు. బృందానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.డాక్టర్ హిమజా బాయ్ మాట్లాడుతూ శ్రీవారి వాహనం ముందు కోలాట ప్రదర్శన చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శన విజయవంతం కావడానికి మాస్టర్ ధనశేఖర్, ఆయన శిష్యుల బృందం అందించిన శిక్షణ, సహకారం ఎంతో కీలకమన్నారు. తమకు సహకరించిన సీడబ్ల్యూఎం ఆనంద్, రైల్వే అధికారులు, ఉద్యోగులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, రైల్వే ఇన్‌స్టిట్యూట్, కేంద్రీయ విద్యాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో మాస్టర్ ధనశేఖర్, 'శ్రీవారి అనుదర్శన' బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ ద్వారా ఎంతోమందికి పరిష్కార మార్గాలు

టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి

రైల్వే కోడూరు రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పా టు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎంతోమందికి పరిష్కార మార్గాలు చూపు తు న్నామని రైల్వే కోడూర్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజపురం టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండలాల నుంచి ప్రజా సమస్యల మీద వచ్చిన వారి అర్జీలను స్వీకరించి వేగవంతంగా సమస్యలను పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసి అందరికీ పరిష్కార మార్గాలు ఏర్పాటు చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. మండలాలలోని భూ సమస్యలు, పెన్షన్ పలు రకాల మౌలిక వసతులపై పలు అర్జీలు విరివిగా వస్తున్నాయని సంబంధిత అధికారులు కూడా వేగవంతంగా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని వారు తెలియజేశారు. దాదాపు కొన్ని నెలలుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తద్వారా ఎన్నో అర్జీదారుల సమస్యలను పరిష్కరించామని తెలియజేశారు. ఐదు మండలాలలోని ప్రజా సమస్యల బాధితుల వివరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, శేఖర్ రాజు, కమతం నాగరాజు, సుదర్శన్ రాజు, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, డీకే ఆర్, చెన్రాజు పోడు రెడ్డి బాబు, శివారెడ్డి, గడికోట సుబ్బరాయుడు, తిరుపతి శేఖర్, గంగులయ్య తో పాటు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## డి.ఫార్మసీలో మిగిలిన సీట్లకు 21న స్పాట్ అడ్మిషన్లు

తిరుపతి విద్య సెప్టెంబర్ 18 ప్రభాత వార్త



ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డి.ఫార్మసీ కోర్సులో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 21న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసులు తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన రెండేళ్ల డి.ఫార్మసీ కోర్సులో ప్రవేశాల కోసం సోమవారం ఉదయం 10 గంటలకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో పాటు నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు, తత్సమాన విద్యార్హత కలిగిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు నిర్దేశిత ధ్రువపత్రాలతో నేరుగా కళాశాలకు హాజరై ప్రవేశాలు పొందవచ్చన్నారు.ప్రవేశాల సమయంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు, ఏపీ ఈఏపీసెట్ ర్యాంక్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో పాటు వర్తించే ఇతర ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు మరణించిన విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రం, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రం తీసుకురావాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.5,700, ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.6,300 ప్రవేశ రుసుముగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు నిర్వహిస్తున్న స్పాట్ అడ్మిషన్లను అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## మృతుల కుటుంబాలకు బియ్యపు ఆకర్ష్ రెడ్డి పరామర్శ

### సంజయ్ అంత్యక్రియలకు ఆర్థిక సాయం....

రేణిగుంట, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:



రేణిగుంట పట్టణంలో ఆకస్మికం గా మృతి చెందిన సంజయ్, ఆర్ ఎం ఎస్ శేఖర్ కుటుం బాలను మాజీ ఎమ్మెల్యే బియ్య పు మధుసూదన్ రెడ్డి కుమా రుడు వైసిపి యువ నాయకులు బియ్యపు ఆకర్ష్ రెడ్డి పరామ ర్శించారు. నేతాజీ కాలనీకి చెందిన సంజయ్, వినాయక ముదిలి వీధికి చెందిన ఆర్ఎం ఎస్ శేఖర్ మృతదేహాలకు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షి  ంచారు. సంజయ్ అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో వైసిపి రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, హాసన్, రేణిగుంట తాజా మాజీ సర్పంచ్ నాగేశం, లోహిత్, ముస్లిం మైనార్టీ వైసీపీ నేత షబ్బీర్, రమేష్, మణి, వినోద్, వరుణ్, విజయ్, భూపతి, కన్నయ్య, ఢిల్లీ తదితరులు పాల్గొని మృతులకు నివాళులర్పించారు.

Back page 4-19:Back page 4-19.qxd 9/18/2026 11:10 PM Page 1



## ప్రతిభ చూపిన విద్యార్థులకు కళా చిత్ర పురస్కారాలు



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని మన్నారు పోలూరు జడ్పీ హైస్కూల్లో ఇటీవల నిర్వహించిన పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కళా చిత్ర సంస్థతరపున శుక్రవారం పురస్కారాలను శ్రీ సిటీ ఎండి రవి సన్నారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆర్ ఎం ఆంజనేయులు,ఆర్ఎం రాజమనెమ్మ, ఆర్ఎం ప్రకాష్ బాబు, ఆర్ఎం స్వరాజ్య లక్ష్మి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది మన్నారు పోలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ టెన్త్ విద్యార్థులకు పురస్కారాలను అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో 547 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన కొండా యువశంకర్‌కు 25 వేల నగదు, 516 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచిన ఉచ్చూరు అంజలికి 15 వేల రూపాయలు, 513 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచిన ఇంటూరిమాధవికి పదివేల రూపాయలు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సిటీ ఎండి రవి సన్నారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి క్రమించి చదివితేనే భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరిలోనూ టాలెంట్ ఉంటుందని వాటిని సక్రమమైన మార్గంలో ఉంచుకోగలిగితే ఉన్నత శిఖరాలను చేరుకోవడం పెద్ద కష్టం కాదని చెప్పారు. ఇందుకు విద్యార్థులు క్రమశిక్షణతో పాటు గురువులు, తల్లిదండ్రుల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీల, ప్రధానోపాధ్యా యులు రాజశేఖర్‌రెడ్డి, కళాచిత్ర పురస్కారాల నిర్వాహకులు ఆర్ఎం భాస్కర బాబు, ఆర్ఎం ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## వట్రపాళెం లే అవుట్‌ను సర్వే చేయించండి



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధి లోని వట్రపాలెంలే అవుట్‌ను సర్వే చేయించి బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ నాయకులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ శైల కుమారికి వినత పత్రాన్ని అందజేశారు. 25 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ లేఔట్‌లో 823 ప్లాట్లు మంజూరు చేశారని అన్నారు. 2010 సంవత్సరం వరకు 120 కుటుంబాలు ఈ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారని చెప్పారు. అనంతరం నివాసం లేని ప్లాట్లను గుర్తించి రెవెన్యూ అధికారులు కొన్ని పట్టాలను రద్దు చేశారని తాసిల్దార్‌కు వివరించారు. 2010 సంవత్సరం నుంచి వట్రపాలెంలో 570 మంది స్థిరనివాసం ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తురని అన్నారు. కాగా ప్రస్తుతం ఈ ప్రాంతంలో లేఅవుట్‌కు పక్కనే ఉన్న ఒక భూస్వామి పేదలైన 6 మంది ప్లాట్లను ఆక్రమించుకోవాలని వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమే విచారించి బాధితులకు తగు న్యాయం చేయాలని సిపిఐ నాయకులు తాసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

## జాతరకు ముందుగా ఆక్రమణల తొలగింపు : ఎమ్మెల్యే



బాలాయపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: పోలేరమ్మ అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆక్రమణలను తొలగించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధికారులను ఆదేశించారు. ఈనెల 30 అక్టోబర్ నెల ఒకటో తేదీ జరగబోవు వెంకటగిరి పోలేరమ్మ జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జాతర సేవా కమిటీ సభ్యులు, అధికారులు పరిశీలించారు. అమ్మవారి జాతరకు లక్షలాదిమంది భక్తులు వస్తారని చెప్పారు. ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో ఆక్రమణలు విచ్చలవిడిగా జరిగి ఉన్నాయని తెలిపారు. కొలతలు వేసి వెంటనే ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారిని తయారు చేసే కుమ్మరి వీధి, జీనుగుల వారి వీధిలోని అలంకార మండపం, పోలేరమ్మ గుడి వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మురుకు కాలువల మీద బండలు వేయాలని కమిషనర్ ఈగ కిరణ్‌కు చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డుపైకి ఉన్న ఆక్రమణలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొంతు శారద, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, పోలేరమ్మ అమ్మవారి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మురళీకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ,నాయకులు దొంతు బాలకృష్ణ, ఆనంద్, గల్లా శ్రీనివాసులు, ఆలయం యువర్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పెద్ద శేషవాహనంపై... గణనాధుని రాజసం



కాణిపాకం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి సిద్ధి బుద్ధి సమేత గణనాధుడు బంగారు పెద్దశేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. ఉదయం చిన్న శేషవాహనసేవను నిర్వహించగా రాత్రి స్వామివారికి బంగారు పెద్దశేషవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ఒశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు రాత్రి దేదీప్యమానంగా అలంకరించిన స్వామి అమ్మవార్లను అలంకారమండపంలో వుంచి వేదపండితుల మత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధరకాల పుష్పాలతో మిరమిట్లు గొలిపేరీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహనంపై వుంచి రాష్ట్రంలోని ప్రఖ్యాత కళాకారులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా గ్రామస్థులు, భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్‌పర్సన్ శివశంకరి, ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, స్థానిక మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే పురస్కారం అందుకున్న గణేష్



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 18 ప్రభాత వార్త: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పరసారత్నం కాలనీకి చెందిన గన్నవరం గణేష్‌కు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా పురస్కారంతో పాటు అభినందనలు లభించాయి. షార్ బస్టాండ్ సెంటర్లో నిర్వహిస్తున్న శ్రీవినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణేష్ చదువులో చూపుతున్న ప్రతిభకు, క్రమశిక్షణను గుర్తించి ప్రోత్సాహక నగదు పురస్కారంతో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు. గణేష్ చదువులోనే కాకుండా కోలాటంలో కూడా రాణించడం సంతోషించదగ్గ పరిణామని పాటు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి పలువురు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## నిరుద్యోగ సమస్య పెంచిన మాజీ సీఎం

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**



బాలాయపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వంలో ఎవరికీ ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ సమస్యలను పెంచిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆరోపించారు. ఎమ్మెల్యే నివాస గృహంలో రాపూరు, సైదాపురం మండలాల్లో నూతనంగా ఎంపికైన మినీ అంగన్వాడి వర్కర్స్, ఆయాలకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. అంగన్వాడి పోస్టును కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. 16 వేల ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చి నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తుంటే కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి విషయం కక్కుతున్నారని విమర్శించారు. ఉపాధ్యాయుల నియామకాలు అక్రమాలు జరిగాయని విమర్శించడం సరికాదు అన్నారు. కొత్తగా అనేక ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమం జరగలేదని మండిపడ్డారు. బటన్ నొక్కుతున్నానని చెప్పారు కానీ ఎవరికి డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. వైసిపి వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని తెలిపారు. సమావేశంలో రాపూర్ సిడిపిఓ సునంద, సొసైటీ అధ్యక్షులు ముద్ద మురళి గౌడ్, దక్కిలి మండల టిడిపి అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, విజియల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవకు...

## హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ గొడుగులు



తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: శ్రీ వేంకటేశ్వరస్వామికి జరిగే బ్రహ్మోత్సవాల్లో గరుడ వాహన సేవ అత్యంత ముఖ్యమైన ఘట్టం.ఈ సందర్భంగా మలయప్ప స్వామికి తమిళనాడు నుండి రెండు మంగళకరమైన వస్తువులను తమిళ భక్తుల తరపున కానుకలుగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. చెన్నై నుండి లక్షలాది మంది భక్తులు దర్శించి, ప్రార్థనలతో పంపించే అందమైన తెల్లని పట్టుతో తయారు చేసిన గొడుగులు శుక్రవారం ఉదయం తమిళనాడుకు చెందిన హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ తరపున తొమ్మిది గొడుగులు తిరుమలకు చేరుకున్నాయి. 11 గొడుగులతో ప్రారంభమైన ఈ పాదయాత్ర ఈ నెల 13వ తేదీన ఆదివారం ఉదయం తమిళనాడు ప్యారిస్ లోని దేవరాజ మొదలయ్య వీధిలో ఉన్న చెన్నకేశవ పెరుమాళ్ ఆలయం ఆవరణలో వేకువజాము నుండి ఈ పవిత్ర గొడుగులకు విశేష పూజలు నిర్వహించిన అనంతరం. కర్ణాటక రాష్ట్రం, తీర్థహళ్లి భీమన్న ఘడే మఠం పీఠాధిపతి రాఘవేంద్ర తీర్థ స్వామి హిందూ ధర్మార్థ సమితి ట్రస్టీ ఆర్.ఆర్ గోపాల్‌జీ తో కలిసి జెండా ఊపి ఈ గొడుగుల పాదయాత్ర ఊరేగింపును ప్రారంభించారు. ఆరు రోజులపాటు జరిగిన ఈ గొడుగుల పాదయాత్రలో దాదాపుగా 15 లక్షల మంది నుండి 20 లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో రెండు గొడుగులను సమర్పించారు. మిగిలిన 9 గొడుగులను శుక్రవారం ఉదయం తిరుమల లోని శ్రీవారి ఆలయం మహాద్వారం ముందు ఈ గొడుగులను హిందూ ధర్మార్థ సమితి ట్రస్టీ ఆర్.ఆర్ గోపాల్‌జీ టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ సి.హెచ్ వెంకయ్య చౌదరి లకు అందజేశారు. గత 23 సంవత్సరాలుగా తిరుమలలో జరిగే బ్రహ్మోత్సవాల్లో తమిళనాడు భక్తుల తరఫున హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ తరపున 11 అందమైన తెల్లని పట్టుతో తయారు చేసిన గొడుగులను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గొడుగుల సమర్పణ కార్యక్రమం కోసం ఎవరి నుంచి విరాళాలు గానీ, హుండీ వసూళ్లు గానీ తీసుకోవడం లేదని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి,ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్ వర్మ, తిరుమల ఆలయ డిప్యూటీ ఈఓ భాస్కర్, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుడికి శ్రీవిల్లి పూలమాలలు



తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: తనకెంతో ప్రియమైన భక్తురాలు తమిళనాడు శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవి ధరించిన పూలమాలలు గరుడసేవలో శ్రీనివాసుడికి అలంకరించేందుకు శుక్రవారం సాయంత్రం తిరుమలకు చేరాయి. గోదాదేవి ధరించిన పూలమాలలను ధరింపజేసే సంప్రదాయాన్ని అనాదిగా పాటిస్తూ భక్తితో తీసుకువచ్చి సమర్పిస్తున్నారు. అలాగే తమిళనాడు చెన్నై నుంచి తొమ్మిది గొడుగులు గరుడసేవకు కొండపైకి చేరాయి.ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ సి.హెచ్. వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విల్లిపుత్తూరు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నశేషవాహనంపై... శివపుత్రుని చిద్విలాసం



కాణిపాకం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం సర్వాలంకృతుడైన స్వామివారు ఆలయ మాడా వీధుల్లో ఉభయదేవేరులతో కలసి చిన్నశేషవాహనంపై అధిరోహించి భక్తులకు అభయ హస్తం అందించారు. ఉదయం ఉత్సవ ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు దేదీప్యమానంగా అలంకరించిన చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మణినాయుడు,ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్‌పర్సన్ శివవంకరి, ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, స్థానిక మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు,చిట్టిబాబు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## 8 రాష్ట్రాలు 21 కళాబృందాలు





తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం జరిగిన కల్పవృక్ష వాహన సేవలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక ప్రదర్శనలు వాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి.8 రాష్ట్రాల నుండి 551 మంది కళాకారులు ఎనిమిది రాష్ట్రాలకు చెందిన 21 కళాబృందాల్లో 551 మంది కళాకారులు తమ అద్భుతమైన ప్రదర్శనలతో తిరుమాడ వీధులను కళా వైభవంతో నింపారు. నాలుగు ఉత్తమ కళాబృందాలకు ఈవో సన్మానం వాహన సేవలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాలుగు కళాబృందాలను టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, ఎస్వీబిసి ఛైర్మన్ బి.శ్రీధర్‌వర్మ కళాకారులను శాలువతో సన్మానించారు.

## కల్పవృక్షంపై రాజమన్నార్‌గా మలయప్ప



తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: శ్రీదేవిభూదేవులతో కలసి చేతిలో బంగారు చర్నాకోలు... మరోచేతిలో దండం ధరించిగోవులగోపన్నగా మలయప్పస్వామి కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. తిరుమలలో కన్నులపండువగా జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకు న్న తరువాత మలయప్పస్వామిని వాహనంపై కొలువుదీర్చారు. కర్పూర హారతులిచ్చారు. స్వామివారి వాహనముందు భక్తులు గోవిందా... గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. భూలోకంలో వృక్షాలు తాము కాసిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అంతటి ప్రత్యేకత వున్న కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి తిరుమాఢవీధుల్లో వైకుంఠవాసుడు కరుణించాడు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, బోర్డు సభ్యులు, అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి దంపతులు, సివిఎస్ఓ మురళీకృష్ణ ,ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి గొడుగులు వితరణ



కాణిపాకం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: కాణిపాకం స్వామివారి బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన శేషవాహనసేవ సందర్భంగా దాతలు గొడుగులను ఆలయానికి విరాళంగా అందజేశారు.ఈమేరకు చిత్తూరు కొంగారెడ్డిపల్లె చెందిన కుమారస్వామినాయుడు అనే భక్తుడు స్వామివారికి ఆరు గొడుగులకు అందజేశారు. వీటిని ఆలయ కె.పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష,సర్వభూపాల వాహనాలపై కల్యాణ వెంకన్న విహారం

**-తుమ్మలగుంటలో భక్తిరస ప్రవాహం**



తిరుపతిరూరల్,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు తుమ్మలగుంటలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో నాలుగోరోజు శుక్రవారం భక్తిరస ప్రవాహంగా మారింది. ఉదయం కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వగా వేలాదిమంది భక్తులు పురవీధులను నింపేశారు. 'గోవిందా...గోవిందా...నామస్మరణలతో తుమ్మలగుంట వీధులు మార్మోగాయి. కల్పవృక్ష వాహనంపై స్వామి దివ్యరూపం దర్శించుకున్న భక్తులు కోరికలు నెరవేరాలని ప్రార్థనలు చేశారు. రాత్రి వేళ ఉభయదేవేరులతో కలిసి సర్వభూపాల వాహనంపై స్వామివారు పురవీధుల్లో విహరించడం ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చింది. రాజాధిరాజునిగా అలంకరించబడిన స్వామివారి వాహన సేవను వీక్షించేందుకు భక్తులు పోటెత్తారు. అంతకుముందు నిర్వహించిన ఊంజల్ సేవలో స్వామివారిని ఊయలలో ఆసీనులుగా చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీసమేతంగా వాహన సేవల్లో పాల్గొని, స్వామివారికి సేవలు అందించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని సారె సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ తాగునీరు, ప్రసాదం, క్యూలైన్ వంటి ఏర్పాట్లు చేసింది.

**నేడు మోహినీ అవతారం...రాత్రి గరుడసేవకు సన్నాహాలు:**

బ్రహ్మోత్సవాలలో ఐదోవరాజు శనివారం ఉదయం మోహినీ అవతారంలో స్వామి దర్శనమివ్వనున్నారు. ఈ అవతారం ద్వారా భక్తులకు ధర్మబోధను అందిస్తారని పండితులు చెబుతున్నారు. రాత్రి అత్యంత ముఖ్యమైన గరుడ వాహనసేవ సాయంత్రం 7గంటల నుంచి అర్ధరాత్రి వరకు వైభవంగా నిర్వహించనున్నారు. గరుడసేవకు లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, ప్రత్యేక దర్శన క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గరుడ వాహనంపై స్వామివారి దర్శనం పొందితే పాప విమోచనం కలుగుతుందనే నమ్మకంతో భక్తులు ఆసక్తి ఎదురుచూస్తున్నారు.

# లోక కళ్యాణం కోసమే... వినాయక హోమాలు-పూజలు





శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బేరివారి మండపం వద్ద వినాయక హోమాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సారథ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఈ ప్రాంతాలపై అధికంగా ఉండటంతో కాపాడు వినాయకా! అంటూ హోమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. ఈ ప్రాంతాల్లో ఓ వైపు వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నామని కోలా ఆనంద్ తెలిపారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయ కుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులతో పాటు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.

**సహపంక్తి భోజనాలు:**

వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారథ్యంలో భారీ ఎత్తున సహపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించటంలో పట్టణ సిఐ వవెంకటేష్, ట్రాపిక్ నిర్వాహకులు వారి సహచరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలను కొండమిట్ట వరసిద్ధి వినాయక భక్త బృందం సారథ్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోలా ఆనంద్‌తో పాటు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, సాయి, కోనేటి అయ్యప్ప, వజ్రం కిషోర్, సొట్టా సుకుమార్, తెలుగుదేశం నాయకులు జి.విజయకుమార్ నాయుడు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్, కంఠా రమేష్, గుమ్మడి దశరధాచ్చారి, ఉమేష్‌రావు, మునిరాజా, మిన్నల్ రవి, తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం బేరివారి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఇఓ బికె వెంకటేశులు పాల్గొని భక్తులకు సేవలందించారు.

## హైస్కూల్లో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం!


పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

తొట్టంబేడు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుకోవాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే అత్యంత కీలకమైన ఈ పాఠశాల ప్రహరీ గోడ లోపల, తరగతి గదుల కిటికీలకు ఆనుకుని భారీ ముళ్ల పొదలు అడవిలా పెరిగిపో యాయి. ఏళ్లుగా శుభ్రం చేయకపోవడంతో పాఠశాల ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లతో నిండి పోయి పాములు, తేళ్లు, ఇతర విషపురుగులకు ఆవాసంగా మారింది. కిటికీలకు ఆనుకుని ఉన్న పొదల నుండి ఏ క్షణంలో పాములు తరగతి గదుల్లోకి ప్రవేశిస్తాయోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయంతో వణికిపోతున్నారు. విద్యార్థులకు ప్రమాదం ఉందని తెలిసినా పాఠశాల యాజమాన్యం, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛ భారత్, పాఠశాలల్లో పరిశుభ్రత అంటూ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందనడానికి ఈ పాఠశాలే ప్రత్యక్ష నిదర్శనం. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను సందర్శించి ముళ్ల పొదలను తొలగించే చర్యలు చేపట్టి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## ఇస్లాం దాచడం కాదు...దానం చేయడం నేర్పుతుంది : రేహాన్

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
ఇస్లాం మతం మనిషికి దానం చేయటం, పదుగురిని ఆదుకోవటం నేర్పుతుంది తప్ప దాచటం దోచుకోవటం నేర్పదని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియామసీదిలో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన దివ్యఖుర్ ఆన్‌లోని సందేశాలను వాటిని అమలు పరచిన మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మనిషి జీవితం తన ఇష్ట ప్రకారం సాగరాదన్నారు. అల్లాహ్ ఆదేశాలను అమలు చేస్తూ వాటిని ప్రవక్త ఎలా ఆచరించారో ఆయనను ఆదర్శంగా మార్గదర్శకంగా నడచుకోవాలని సూచించారు. నేడు సమాజంలో పరిస్థితి పరిశీలిస్తే మనం బతికేది 60 నుంచి 70 సంవత్సరాలైతే పది తరాలకు సరిపడ్డ సంపాదించుటకు తహ తహ లాడుతూ దారి తప్పుతున్నామన్నారు. దివ్యఖుర్ ఆన్‌లో స్పష్టంగా 'జకాత్' తప్పని సరి చేసారంటే మనం సంపాదించిన సంపాదనలో కొంత నిరుపేదలకు సహాయం చేసి ఆదుకోవాలని అని వివరించారు.

## మంచినీటి ట్యాంకా... పశువుల పాకా!

### కొత్త కన్నలిలో అధికారుల నిర్లక్ష్యం



తొట్టంబేడు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
ప్రజల దాహార్తిని తీర్చాల్సిన తాగునీటి ట్యాంక్... నేడు పశువుల పాకగా, గడ్డివాముల డంపింగ్ యార్డ్‌గా మారింది. తొట్టంబేడు మండలం పెద్దకన్నలి పంచాయతీ పరిధిలోని కొత్త కన్నలి గ్రామంలో నెలకొన్న ఈ దారుణ పరిస్థితిపై గ్రామస్థులు మండిపడుతున్నారు. గ్రామానికి తాగునీరు అందించే ప్రధాన వాటర్ ట్యాంక్ సమీపంలో నివాసం ఉండే జయరామరెడ్డి అనే వ్యక్తి ట్యాంక్ చుట్టూ అక్రమంగా గడ్డివాములు వేసి అడ్డుకున్నాడని, అక్కడే పశువులు, ఆవులను కట్టేసి పేడ దిబ్బలుగా మార్చాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధభరితంగా మారి దోమలకు నిలయంగా తయారైంది. అక్కడితో ఆగకుండా అంగన్వాడీ కేంద్రం వద్ద కూడా ఇదే తంతు కొనసాగుతోంది. పసిపిల్లలు విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన కేంద్రం వద్ద పశువులను కట్టేయడం, పేడ వేయడంతో చిన్నారులు ముక్కు మూసుకుని కూర్చోవాల్సిన దుస్థితి నెలకొంది. దీని వల్ల అంటువ్యాధులు ప్రబలి గ్రామం మొత్తం ఆస్పత్రి పాలు అయ్యే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో శుక్రవారం గ్రామస్థులు ఏకమై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. సురేంద్రనాథ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించి ట్యాంక్ పరిసరాలను పరిశుభ్రం చేసి, ఆక్రమణలను తొలగించి గ్రామస్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని వేడుకున్నారు.

## వినాయకుని ఆశీస్సులందరిపై కలగాలి

**-ముత్తంఫౌండేషన్ అంజనిటైల్స్ అన్నదానం**

**పుత్తూరురూరల్, సెప్టెంబర్ 18ప్రభాతవార్త:**
వినాయకుని నవరాత్రుల్లో భాగంగా సాయినగర్‌లో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ముత్తంఫౌండేషన్ ,అంజనిటైల్స్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆ షోరూమ్ అదినేత రాంబాబు నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తం ఫౌండేషన్ రాంబాబూ, డోలాచౌదరి, మదన్, రమేశ్‌మందడి, వెంకటముని, మహేశ్‌రాజు, మనోజ్‌కుమార్, భాస్కర్‌నాయుడు, గాలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### గంగలపూడి చెరువును...

## తవ్వేస్తున్న మట్టి మాఫియా

శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి రూరల్ మండల పరిధిలోని గంగలపూడి చెరువు మట్టి మాఫియా కబంధ హస్తాల్లో చిక్కుకుంది. వందలాది ఎకరాలకు సాగు నీరు, గ్రామాలకు తాగునీరు అందించే ఈ చెరువును కొందరు అక్రమార్కులు అడ్డగో లుగా తవ్వేస్తున్నారు. జేసీబీలు, టిప్పర్లతో చెరువు లోని మట్టిని ఇష్టారాజ్యంగా తోడేసి, పల్లం పరిసరాల్లో కొత్తగా వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్లకు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం చెరువులో మట్టి తీయాలంటే సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి. కానీ ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా దందా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజూ వందల ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నా రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. అధికారుల అండదండలతోనే ఈ అక్రమ దందా సాగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెరువును ఇలాగే తవ్వేస్తే రానున్న కాలంలో చెరువు కబ్జాకు గురయ్యే ప్రమాదంతో పాటు, నీటి నిల్వ సామర్థం పూర్తిగా దెబ్బతిని రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వేలవేడు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇక సహించలేక గ్రామస్థులంతా ఏకమై మట్టిని తరలిస్తున్న టిప్పర్లను అడ్డుకుని నిలదీశారు. గడిచిన కొద్ది రోజుల వ్యవధిలో ఇసుక ట్రాక్టర్ల వలన జరిగిన ప్రమాదాలు చాలానే ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గంగలపూడి చెరువును సందర్శించి, అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువును కాపాడాలని వేలవేడు గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## జాతీయ స్థాయిలో నిత్య హాసిని సత్తా

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో నిర్వహించిన సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్-2026లో శ్రీకాళహస్తికి చెందిన పత్తి నిత్య హాసిని అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో సత్తా చాటింది. శ్రీకాళహస్తిలోని నిత్య ఫిట్‌నెస్ సెంటర్ నిర్వాహకులు జ్యోతిరావు, రూపాదేవి దంపతుల కుమార్తె నిత్య హాసిని ఆంధ్రప్రదేశ్ తరఫున ఈ జాతీయ స్థాయి పోటీల్లో షాట్‌పుట్, డిస్కస్ త్రో రెండు విభాగాల్లో పాల్గొంది. రెండు ఈవెంట్లకు ఎంపికైన ఏకైక బాలికగా నిలిచిన నిత్య.. షాట్‌పుట్‌లో 12.12 మీటర్లు విసిరి ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది. డిస్కస్ త్రోలో 33.85 మీటర్ల దూరం విసిరి నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా నిత్య హాసిని మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన కోచ్‌లు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్య హాసిని జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం పట్ల ఆమె కోచ్‌లు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను అందాలి

తొట్టంబేడు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
తొట్టంబేడు పంచాయతీ పరిధిలో అర్హులై ఉండి కూడా పింఛన్లకు నోచుకోని ప్రతి ఒక్కరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని తంగేళ్లపాలెం సింగిల్ విండో అధ్యక్షుడు బీమాల భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం తొట్టంబేడు సచివాలయాన్ని సందర్శించిన వారు సచివాలయ అధికారి అరుణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛను ఎంతో భరోసా అని, అర్హుల జాబితాలో ఉన్న కొత్తగా 25 మందికి పింఛన్లు మంజూరు చేయడం ద్వారా వారికి ఆర్థికంగా అండగా నిలిచినట్లు అవుతుందని తెలిపారు.

## కోలా ఆనంద్‌ను సత్కరించిన యువత

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చోటు చేసుకున్న వర్షాభావ పరిస్థితిపై స్పందించి మహాగణపతి హోమాన్ని నిర్వహించిన రాష్ట్రబిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌ను ఆ వార్డు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్, బిజెపి యువకులు సత్కరించారు. సామాజిక కార్యక్రమాల్లో తనదైన శైలిలో ముందుకు వెళుతున్న కోలా ఆనంద్‌కుమార్ యువతకు మార్గదర్శకంగా ఉన్నారని అభినందించారు. ఆయనతో పాటు ఆయనకు చేదోడుగా ఉంటున్న వజ్రం కిషోర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జజిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, ఎన్‌డిఏ కూటమి నాయకులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కూనాటి నాగరాజు, ధర్మయ్య, సుబ్బయ్య, పుల్లయ్య నాయుడు, అమర్‌నాద్, మురళి, వాసు, తాటికొండ భరత్, కిర్మాని, రాజు, రెడ్డి, పుణ్యం డిల్లికుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చోటు, కుమార్, వినయ్ తదితరులు, అభిమానులు భారీ ఎత్తున సన్మానంలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో స్వచ్ఛతా హీ సేవా ప్రారంభం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో స్వచ్ఛతా హీ సేవా 2026 కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం టీజీపీ కాలనీలోని ఎస్.ఎస్.బి మున్సిపల్ హైస్కూల్ లో స్వచ్ఛ పాఠశాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ కె.వి. కృష్ణారెడ్డి విద్యార్థులకు వ్యర్థాలను మూలం వద్దే వేరు చేయడం, ఘన వ్యర్థాల నిర్వహణ నియమావళి 2026, వ్యర్థాల నుండి సంపద సృష్టి వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ సి. తేజస్విని, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్ సంకల్పానికి గణనాథుని ఆశీస్సులు

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతరం శ్రమిస్తున్న మంత్రి నలోకేష్ సంకల్పానికి గణనాథుని ఆశీస్సులు మెండుగా ఉండాలని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం కూడలిలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మట్టి వినాయకుని వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమేష్ రావు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల స్ఫూర్తిని గౌరవిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్, సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇప్పించేలా ఉత్తర్వులు ఇచ్చిన మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, పీఏసీఎస్ చైర్మన్ బీమాల భాస్కర్, వజ్రం కిషోర్, నాగమల్లి దుర్గాప్రసాద్, మునిరాజా యాదవ్, చిల్లకూరు మణి, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన టీడీపీ నేతలు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :
యువనేత, మంత్రివర్యులు లోకేష్ యువగళం పాదయాత్ర శ్రీకాళహస్తికి విచ్చేసిన సందర్భంగా నాటి వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, మధుసూదన్‌రెడ్డి సారథ్యంలో తమపై అక్రమ కేసు నమోదు చేశారని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆ కేసుకు సంబంధించిన వాయిదాకు శ్రీకాళహస్తి కోర్టుకు హాజరయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ చట్టం మీద ఉన్న గౌరవంతో, అక్రమ కేసు అని తెలిసినా న్యాయంపై ఉన్న నమ్మకంతో వాయిదాలకు హాజరవుతున్నాం. కోర్టుకు హాజరైన వారిలో రాష్ట్ర కార్యదర్శి దశరథాచారి, పట్టణ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, పార్టీ నాయకులు మునిరాజా యాదవ్, అద్దంకి కిట్టు, భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కుప్పం.. రామకుప్పం సరిహద్దుల్లో జంట ఏనుగులు

కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త
కుప్పం మండలం నాయనూరు రామకుప్పం కుప్పం మండలం బల్ల అటవీ ప్రాంతాల సరిహద్దుల్లో జంట ఏనుగులు సంచరిస్తున్నాయి. మరోపక్క రామకుప్పం మండలం ననియాల అటవీ ప్రాంతంలో ఒంటరి ఏనుగు సైతం సంచరిస్తోంది. సరిహద్దు ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు.

# తిరుపతి డివిజన్

## శివయ్య సేవలో మాజీ సుప్రీం న్యాయమూర్తి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శుక్రవారం సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జే.కే. మహేశ్వరి కుటుంబసభ్యులతో పాల్గొన్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేదపండితులతో ఇఓ బికె వెంకటేశులు, ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించే మహిమాన్విత పూజలను జరిపించుకున్నారు. వారికి ఆలయ ఇఓ వవెంకటేశులు ఆలయంలోని అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

## శివయ్య సేవలో దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ చైర్మెన్



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం విజయవాడ దుర్గా మల్లేశ్వరాల యం ధర్మకర్తల మండలి చైర్మెన బుర్రా రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో పూజలు జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. స్వాగతం చెప్పిన వారిలో ఆలయ చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ స్వాగతించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి చైర్మెన్ ప్రత్యేకంగా వేదపండితులతో ఆశీర్వదించారు. కాగా స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థ ప్రసాదాల అందించారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

## తిరుపతిలో సిఎస్‌బి ఐఏఎస్ అకాడమీ ప్రారంభం



తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:
రాయలసీమ ప్రాంత విద్యార్థులకు తిరుపతిలోనే నాణ్యమైన సివిల్స్, గ్రూప్1, గ్రూప్2 కోచింగ్ అందించాలనే లక్ష్యంతో సిఎస్‌బి ఐఏఎస్ అకాడమీను ప్రారంభిస్తున్నట్లు అకాడమీ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ బాలలత మల్లవరపు తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ ఢిల్లీ, హైదరాబాద్ స్థాయిలో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో కోచింగ్ అందిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 19 నుంచి ఎయిర్ బైపాస్ రోడ్డులో సోనోవిజన్ ఎదురుగా, బాలాజీ కాలనీలోని అకాడమీ ప్రాంగణంలో యుపిఎస్‌సి (ఐఏఎస్, ఐపిఎస్), ఏపిపిఎస్‌సి గ్రూప్1, గ్రూప్ 2కు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ కోచింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. హైదరాబాద్, విజయవాడలో తమ అకాడమీ ద్వారా ఇప్పటికే కోచింగ్ అందిస్తున్నామని, అదే విధమైన నాణ్యమైన శిక్షణను తిరుపతిలోనూ అందుబాటులోకి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. రాయలసీమ విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లడం వల్ల అయ్యే ఖర్చు, ఇబ్బందులను తగ్గించేందుకు తక్కువ ఫీజులతో శిక్షణ అందించనున్నట్లు బాలలత తెలిపారు. డిగ్రీ మొదటి, రెండో, చివరి సంవత్సరం విద్యార్థులు కూడా ముందుగానే సివిల్స్‌కు సిద్ధమయ్యేలా ప్రత్యేక సాయంత్రం తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులకు రెగ్యులర్ పరీక్షలు, స్టడీ మెటీరియల్, రోజువారీ కరెంట్ అఫైర్స్, న్యూస్ పేపర్ రీడింగ్‌తో పాటు పోటీ పరీక్షల కోణంలో సమకాలీన అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇప్పటికే యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కరెంట్ అఫైర్స్‌ను తెలుగులో వివరిస్తున్నామని పేర్కొన్నారు. తాను స్వయంగా సివిల్స్ పరీక్షలో రెండుసార్లు ర్యాంక్ సాధించానని, 2016లో పొలిటికల్ సైన్స్ ఆప్షనల్‌లో 167వ ర్యాంక్‌తో టాపర్‌గా నిలిచినట్లు బాలలత తెలిపారు. తమ అకాడమీ నుంచి పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, గ్రూప్1 అభ్యర్థులు విజయాలు సాధించారని చెప్పారు. తిరుపతి, రాయలసీమకు చెందిన సివిల్స్ ర్యాంకర్లను ఆహ్వానించి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు కూడా నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

## నిత్యాన్నదానానికి విరాళం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం అన్నమయ్యజిల్లాకు చెందిన భక్తుడు విరాళం అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి నిత్యభక్తుడు రామసముద్రానికి చెందిన గబ్బూరి బదరీనాథ్ ఆయన శుక్రవారం కుటుంబసభ్యులతో కలసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తరువాత ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డితో తాను నిత్యాన్నదాన పథకానికి విరాళం ఇవ్వాలని కోరారు. దాంతో వారు రూ.25వేల రూపాయలు విరాళం ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి అందించారు. వారికి ఆలయ ఎపిఆర్ఓ రవి స్వామి అమ్మవార్ల అంతరాల దర్శనంతో పాటు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామప్ప మృతి

బైరెడ్డిపల్లి ,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త
బైరెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తఇండ్లు రామప్ప శుక్రవారం ఉదయం అనారోగ్య కారణాల చేత మృతిచెం దారు. వీరి మృతికి వివిధ పార్టీల నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు (వాసు), మొగసాల కృష్ణమూర్తి , మొగసాల రెడ్డప్ప, లక్కనపల్లి శ్రీనివాసులు రెడ్డి, భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, పలమనేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ శివశంకర్, మండల అధ్యక్షులు ఖాదర్ బాషా తదితర నాయకులు, కార్యకర్తలు రామప్ప భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## గుర్తు తెలియని వ్యక్తి రుయాలో చికిత్స పొందుతూ మృతి

తిరుపతి క్రైం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త
గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రుయా హాస్పిటల్‌లో చోటుచేసుకుంది. తిరుపతి వెస్ట్ పోలీసులు సమాచారం మేరకు ఈ నెల తొమ్మిదవ తారీకు వైద్యం కోసం వచ్చిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. మృతుని వద్ద ఎటువంటి గుర్తింపు కార్డు లేనందున తిరుపతి రుయా మార్చురికి తరలించారు. మృతులకు సంబంధిత వివరాలు తెలిసినవారు తిరుపతి వెస్ట్ పోలీసులను సంప్రదించండి.

## గణేష్ నిమజ్జనంలో ఘర్షణలు - ముగ్గురికి గాయాలు

తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 18, ప్రభతవార్త
భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించవలసిన వినాయక చవితి నిమజ్జనం కార్యక్రమంలో ఒక వర్గం మరో వర్గంపై దాడి చేసి ముగ్గురిని గాయపరచిన ఘటన తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగేశ్వర్ నగరులో చోటుచేసుకుంది. తిరుపతి రూరల్ ఎస్సై శ్రీరామ్ సమాచారం మేరకు తిరుపతి లింగేశ్వర్ నగర్‌లో బుధవారం రాత్రి వినాయక నిమజ్జనం కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అయితే లింగేశ్వర నగర్ వినాయక కమిటీ సభ్యులలో ఒక వర్గం మరో వర్గం పై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను గాయపరిచారు. ఈ దాడిలో మురళి, అతని అనుచరులు బీరు బాటలు, కత్తులతో దాడికి పాల్పడ్డారు. అనంతరం బాధితుడు మణికంఠ తిరుపతి రూరల్ పోలీసులను ఆశ్రయించగా పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దళితులు హిందూ దేవాలయ ప్రవేశానికి వందేళ్లు

### - కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ వెల్లడి

తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త
అఖండ భారత దేశంలో దళితులు హిందూ దేవాలయ ప్రవేశం చేసి, కర్పూర హారతి ఇచ్చిన చారిత్రక ఘట్టానికి వందేళ్లు పూర్తయిందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1925 అక్టోబర్ 13న భారతదేశంలో మొట్ట మొదటిసారి హిందూ దేవాలయంలోకి దాసరి మురుగన్ అనే ఒక పంచముడు ప్రవేశించి, కర్పూర హారతి ఇచ్చాడని తెలిపారు. అతనిపై సెక్షన్ 295 ప్రకారం కేసు పెట్టి, తిరుపతి జైల్లో పెట్టారన్నారు. విషయం తెలుసుకున్న రాజగోపాలాచారి తిరుపతికి వచ్చి, కోర్టులో వాదనలు వినిపించి, మురుగన్‌కు శిక్ష పడకుండా చేశారన్నారు. అలాగే సెక్షన్ 295 రద్దు చేయాలి జడ్జిని కోరడం జరిగిందన్నారు. ఆ జడ్జిమెంట్ కాఫీలు మా వద్ద ఉన్నాయన్నారు. అక్టోబర్ 11, 12, 13 తేదీల్లో తిరుపతిలో జరిగే దళిత ఆలయ ప్రవేశ శతాబ్ది ఉత్సవాలకు దేశంలోని పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని చింతామోహన్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ఎస్సీ, ఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విలేకరులు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు రవి, తేజోవతి, శాంతి యాదవ్ పాల్గొన్నారు.